నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

శుక్రవారం 20 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 20, 2023 | WARANGAL HANUMAKONDA | పేజీలు PAGES : 16






## ఎర్రబెల్లి, కడియంకు బీఫారాలు

దేవరుప్పుల/స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 19 : పంచాయతీరాజ్ శాఖ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరికి సీఎం కేసీఆర్ గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో బీ ఫారాలు అందించారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ స్థానిక శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు.



కాజీపేటలో ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్

## నయవంచనకు మారుపేరు కాంగ్రెస్

- నమ్మకానికి నిదర్శనం సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల వ్యూహాలు ఖతం
- మూడోసారి పార్టీ అధికారంలోకి రావడం ఖాయం
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- కాజీపేటలో రోడ్డు షో, ప్రచారం
- 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల చేరిక

12



గీసుగొండ : నందనాయక్‌తండా కాంగ్రెస్ యూత్ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## కేసీఆర్‌తోనే గ్రామాలు సుభిక్షం

- కాంగ్రెస్‌వి దిగజారుడు రాజకీయాలు
- అధికారం కోసం మోసపూరిత హామీలు
- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి: ఎమ్మెల్యే చల్లా
- పార్టీలో చేరిన నందనాయక్‌తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు

3



బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్ పక్కన చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్సీ పోచంపల్లి, ఎంపీలు దయాకర్, కవిత

# కాంగ్రెస్ షో అట్టర్ ఫ్లాప్

- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆరు హామీలు ఎందుకు అమలు చేయడం లేదు
- రాహుల్ గాంధీ మాటలు హాస్యాస్పదం
- మేడారం జాతరకు జాతీయ హోదా ఇప్పుడు గుర్తుకొచ్చిందా?
- విభజన హామీలపై పార్లమెంట్‌లో ఎప్పుడైనా మాట్లాడారా?
- కాంగ్రెస్ తెచ్చిన పోడు చట్టంతో గిరిజనులకు అన్యాయం
- ఢిల్లీ నాయకుల నిర్ణయాలు గల్లీ ప్రజలకు అవసరం లేదు
- కేసీఆర్ పాలనలోనే ములుగు ప్రాంతం అభివృద్ధి
- ములుగులో గులాబీ జెండా ఎగురవేస్తాం
- విలేకరుల సమావేశంలో మంత్రి సత్యవతిరాథోడ్
- రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ పర్యటన
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- హాజరైన చీఫ్ విప్ దాస్యం, ఎంపీలు పసునూరి, కవిత

IV

## రాహుల్, ప్రియాంక గాంధీల ములుగు పర్యటనకు ఆదరణ కరువు

కాంగ్రెస్ ములుగు సభ అట్టర్ ఫ్లాప్ అయిందని, ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకా గాంధీల మాటలకు ప్రజల నుంచి కనీసం స్పందన కూడా లభించలేదని స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ ఎద్దేవా చేశారు. గురువారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీలు దయాకర్, కవితతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఢిల్లీ నేతల మాటలను గల్లీ ప్రజలు విశ్వసించరని, అరవై ఏళ్లు ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ కనీసం రామప్ప ఆలయాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పుడు అధికారదాహంతో జాతీయ హోదా కల్పిస్తామని చెప్పడం హాస్యాస్పదమని, విభజన హామీలపై ఏనాడైనా రాహుల్ గాంధీ, రేవంత్ మాట్లాడారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలోనే ములుగు ప్రాంతం అభివృద్ధి చెందిందని, ఈ సారి ఇక్కడ గులాబీ జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ ములుగులో పర్యటించారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. - హనుమకొండ, అక్టోబర్ 19

కొత్త జీపీ కార్యాలయాలకు త్వరలోనే సొంత భవనాలు అందుబాటులోకి రానున్నాయి. భవనాలు శిథిలావస్థలో ఉన్న పంచాయతీలకూ రాష్ట్ర సర్కారు నిధులు మంజూరు చేసింది. వరంగల్ జిల్లాలో 192 భవనాల కోసం ప్రభుత్వం రూ.38.40 కోట్లు సమకూర్చగా, ఇప్పటికే పదిహేనింటి నిర్మాణం పూర్తయింది. నిర్మాణ పనులను పీఆర్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగాలు పర్యవేక్షిస్తుండగా, వచ్చే ఏడాది జనవరిలోపు అన్నింటిని పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. - వరంగల్, అక్టోబర్ 19(నమస్తేతెలంగాణ)

కొత్తగా ఆవిర్భవించిన జీపీలకు మహర్దశ

## పంచాయతీలకు సొంత భవనాలు

- భవనాలు శిథిలావస్థలో ఉన్న గ్రామాలకూ నిధులు
- వరంగల్ జిల్లాలో 192 భవనాల నిర్మాణానికి రూ.38.40 కోట్లు
- ఇప్పటికే పదిహేను భవనాల నిర్మాణం పూర్తి
- జనవరిలోగా అన్నీ అందుబాటులోకి..

2



గీసుగొండ మండలం ఎలుకుర్తిలో నిర్మాణం పూర్తయిన జీపీ భవనం